R.N.I. No. APTEL 06225 / 1 / 1 / 99 - TC

బహ్మాజ్ఞానం అంటే ప్రపంచంలో ఉన్నటువంటి కష్టాలను భరించలేక, పలాయనవాదులు ఈనాడు కోరుకునేటటువంటి ముక్తి కాదు. రారాజులు రాజ్యం చేయటానికి ముందు నేర్చుకునేటటువంటి విద్య ఒకప్పుడు బ్రహ్మాజ్ఞానం.

ఋషులు కూడా వాళ్ళ పిల్లల్ని, బ్రహ్మజ్ఞానం నువు నేర్చుకున్నావా? ఎలా తెలుస్తుంది నీకు అంటే, రాజు దగ్గరకు వెళ్ళమనేవారు. ఎంచేత?

ఆ కాలపు రాజులు, దాన్ని ప్రాక్టీస్ చేసి రాజ్యం చేసేవారు. అంచేత ఆ రాజ్యంలో ఎక్కడా, ఏ విధమైనటు వంటి అల్లర్లు ఉండేవి కాదు. ఎవరికి ఏ విధమైనటువంటి రోగాలు వచ్చేవి కాదు, కర్మ సంబంధమైనవి తప్ప. వాడు చేసుకున్నవవి, దానికి ఎవడేం చేస్తాడు?

సూర్యాజ్ఞానము తెలుసున్నటువంటి రాజుల చరిత్రలో, ఇది గ్యారంటీ. ఆ రాజు ఏదన్నా అన్నాడనుకోండి, అది జరగాల్సిందే. జరిగి తీరాల్సిందే, అంతే అది. మీకు కూడా ఆ స్థాయి గ్యారంటీగా వస్తుంది.

డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ

Printed Book Packet
Containing Periodical

To

24/4
Smt. K. Bhanumathi,
C/o. Sri K. Sadananda Murthy,
140/2, Motinagar,
Aditya Nilayam, HYDERABAD

From:
Swarnayugamu,
Indra Computers, Sriram Chits Complex,
Near: Nataraj Theatre, Bhimavaram - 534 002,
W.G. Dt. Ph. 35911 (R).

# స్వర్ణయుగము

వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 1 ఆగస్టు 2000 సంచిక - 2

రూ. 10/-

## ఉన్నత శిఖరాలను అధిరోహింపజేసే మానసికస్థితులు

వ్యవస్థ
బాధ్యత
విశాల దృక్పథం
నిర్విరామ కృషి
కృతజ్ఞత



డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ M.Sc., Ph.D.

ఈ సంచికలో పాఠకులకు తెలియజేస్తున్న విషయాలు, 1999, మే నెల 11 - 17 తారీఖులలో జరిగిన యూత్ మెంబర్స్ కేంప్‌లో డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు ఈనాటి యువతకు కోటీశ్వరులు కావాలనే లక్ష్యాన్ని ప్రబోధిస్తూ అందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తూ "ఐశ్వర్యము యొక్క మానసికస్థితి" అనే అంశంపై ఇచ్చిన ఉపన్యాసాలలోనిది.

### స్వర్ణయుగము

విడి ప్రతి: రూ. 10.00
సంవత్సర చందా: రూ. 120.00

### చందా పంపించవలసిన చిరునామా:


పి. సీతారాముడు,
ఇంద్రా కంప్యూటర్స్,
శ్రీరామ్ చిట్స్ కాంప్లెక్స్,
నటరాజ్ థియేటర్ వద్ద,
భీమవరం - 534 002,
ప.గో. జిల్లా.
ఫోన్: 35911 (రెసిడెన్స్)


### శ్రేయోభిలాషులకు, అభిమానులకు విజ్ఞప్తి

ఆధ్యాత్మిక విద్యను నిత్యజీవితంతో ముడిపెడుతూ, ఒక నూతన వైజ్ఞానిక పంథాలో అందిస్తున్న డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి ఉపన్యాసాలను సమాజానికి అందించటానికి ప్రయత్నిస్తున్న స్వర్ణయుగము పత్రికకు మీ సంపూర్ణ సహాయ, సహకారాలను అందిస్తూ, సాధ్యమైనంత ఎక్కువమంది సభ్యులను పత్రికకు చేర్పించవలసినదిగా కోరుచున్నాను.

ఎడిటర్


Printed, Published and Owned by P. Sita Ramudu and Printed at Bhavana Offset Printers, Vijayawada and Published at 50, Venugopal Nagar, Guntur - 4, A.P.
Editor: P. SITA RAMUDU

Administrative Office:
SWARNAYUGAMU,
Indra Computers, Sriram Chits Complex,
Near: Nataraj Theatre, Bhimavaram - 534 002,
W.G. Dt. Ph. 35911 (R).







భూమిపై స్వర్గావతరణ!
వేద సంస్కృతి పునర్జాగరణ!!
శాంతి, సుఖము, సంపద అందరికీ!!!

# స్వర్ణయుగము

సంపుటి - 1 ఆగస్టు 2000 సంచిక - 2




## ఐశ్వర్యము యొక్క మానసిక స్థితి

**దైవీలక్షణాలను పుష్కలంగా కలిగివుండే భారతీయులను, ఆసురీ లక్షణాలు ఎక్కువగా కలిగివుండే విదేశీయులు జయించటం అంటే ధర్మాన్ని అధర్మం జయించినట్లేకదా అనే ప్రశ్నకు సమాధానమిస్తూ యోగి అరవిందులు ఇలా అంటారు.**

"భారతదేశం విదేశీయుల చేతిలో ఓడిపోవటానికి కారణం ధర్మానికి విజయం కలగటమే. ఎందుచేతనంటే, సోమరితనం, స్వార్థచింతన, అనైక్యత, బలహీనుల అణచివేత మొదలైన అనేక అసురీ లక్షణాలతో నిండివున్న ఈనాటి భారతజాతిని క్రమశిక్షణ, సమైక్యత, నిరంతర పరిశ్రమ, అంకితభావం, దేశభక్తి మొదలైన దైవీగుణాలతో ఉండే విదేశీసమూహాలు ఓడించాయి."

*అసఫలత, అశాంతి, అనారోగ్యం, దారిద్ర్యం మొదలైన అనేక లేములతో బాధపడుతున్న వారికి కూడా పై సమాధానమే వర్తిస్తుంది. ఏ దైవీలక్షణాలు సహజంగానే మనిషిని పురోగమింపజేస్తాయో, ఆ యా దైవీలక్షణాల సముపార్జనే లక్ష్యంగా కలిగివుండే మానవసమూహాలు ఉండే ప్రతిచోటా వెల్లివిరిసేది*

**స్వర్ణయుగమే!**

# దైవీ లక్షణములు

- భయము లేకుండుట
- చిత్తశుద్ధి
- జ్ఞానయోగస్థితి
- దానము
- బాహ్యేంద్రియ నిగ్రహము
- (జ్ఞాన) యజ్ఞము
- స్వాధ్యాయము
- తపస్సు
- ఋజుత్వము (కపటము లేకుండుట)
- అహింస
- సత్యము
- కోపము లేకుండుట
- త్యాగబుద్ధిగలిగియుండుట
- శాంతిస్వభావము
- కొండెములు చెప్పకుండుట
- ప్రాణులందు దయగలిగియుండుట,
- విషయలోలత్వము లేకుండుట
- మృదుత్వము (క్రౌర్యము లేకుండుట)
- (ధర్మ విరుద్ధకార్యములందు) సిగ్గు
- చంచల స్వభావము లేకుండుట
- ప్రతిభ (లేక, బ్రహ్మ తేజస్సు)
- ఓర్పు (కష్టసహిష్ణుత),
- ధైర్యము
- బాహ్యాభ్యంతర శుచి,
- ద్రోహబుద్ధి లేకుండుట
- అభిమానరాహిత్యము

అభయం సత్త్వసంశుద్ధిర్జ్ఞానయోగవ్యవస్థితిః
దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయస్తప ఆర్జవమ్.


అహింసా సత్యమక్రోధస్త్యాగశ్శాంతిరపైశునమ్
దయా భూతేష్వలోలత్వం మార్దవం హ్రీరచాపలమ్.

తేజః క్షమా ధృతిశ్శౌచమద్రోహో నాతిమానితా
భవన్తి సమ్పదం దైవీమభిజాతస్య భారత.

భగవద్గీత 16 - 1,2,3.







## ఉన్నత శిఖరాలను అధిరోహింపజేసే మానసిక స్థితులు

# వ్యవస్థ

జీవితంలో ఉన్నత లక్ష్యానికి చేరుకోవటానికి మొదట నేర్చుకోవలసినది, ఆర్గనైజేషను.
అడ్డదిడ్డంగా కూర్చోవడం అనేది మీ యొక్క మానసికస్థితిని తెలుపుతుంది.
ఆర్గనైజ్డ్‌వేలో కూర్చుంటే మీ యొక్క మానసికస్థితి కరెక్టవుతుంది.
మిలట్రీ వాళ్ళకి మనకి తేడా ఉండడానికి కారణం అదొక్కటే. మిలట్రీ చాలా డిసిప్లిన్డ్ అని
మనం ఒప్పుకుంటామా, ఒప్పుకోమా? ఏమిటి తేడా?

మీ ఇంట్లో మీరు మంచినీళ్ళు కోసం గ్లాస్ తీసి పెట్టినప్పుడు, తీసిన చోటే గ్లాసు పెడితే వ్యవస్థలో ఉన్నట్లు. ఎక్కడ త్రాగారో అక్కడే పెట్టేస్తే?

"మా అమ్మాయి ఇంజనీరింగ్ చదువుతోంది. మా అబ్బాయి ఇంజనీరింగు చదువుతున్నాడు, అబ్బో చాలా కష్టపడిపోతున్నారు వాళ్ళు" అని మీ అమ్మో, నాన్నో తీసారనుకోండి మీరు ఎదగలేరు. తీసిన వస్తువుల్ని ఎక్కడ పడితే అక్కడ పెట్టేస్తే మీరు ఎదగలేరు. అంచేత ఆ మానసికస్థితిని ఇక్కడ చెప్పుకొంటి. ఈ ఏడురోజుల్లో నేను మీకు మొత్తం ఆ మానసికస్థితి గురించి చెప్తాను. ఒకసారి చెప్పింది. రెండోసారి చెప్పించుకోకూడదు. ఒకసారి చెప్పేసాం అనుకోండి ఇంక ఎట్టి పరిస్థితుల్లోనూ దాన్ని రిపీట్ చేయకండి. కనీసం యూల్ అయినా దీనిని పాటించండి.

హారతి ఇస్తున్నప్పుడు నేను చూస్తాను, ఎప్పుడూ లైన్ కరెక్టుగా వుండదు. కాని వాళ్ళ దగ్గర నుంచి ఇంకా ఏదో ఆశించాలని లేదు నాకు. మీనుంచి చాలా ఆశలువున్నాయి నాకు. అంచేత మీకు కాస్త గట్టిగా చెప్పేది. అర్థం అయ్యింది కదా!

The way of life, ఎలాగ ఆ రిచ్‌నెన పనిచేస్తుంది అని చెప్పటానికి చిన్న ఎగ్జాంపులు,

హెల్త్ బాగాలేదు కనుక నేను పడుకున్నాను. పది, పదిహేను రోజులు బట్టీ చాలా సీరియస్‌గా ఉందికదా, పడుకున్నాను. లేచి అనుకుంటున్నాను, "నేను లేటయిపోయానే, అసలు వాళ్ళకి చెప్తూ వుంటాను లేటుగా వెళ్ళకండిని, ఇదని" అని. సరే ఒకాయన క్రొత్త బండి తీసుకొచ్చి పెట్టి, మీరు బండి మీద పదండి మాష్టారు అన్నాడు. బండి నేనేం అడగలేదు, ఆ క్షణంలో బండి ఉంటుందని నా మనసులో లేదు.

రిచ్‌నెన్ ఎందుకుంటుంది అంటే ఆ మానసికస్థితిలో ఉంటుంది. ఆ మానసిక స్థితి వస్తే, అవి వస్తాయి మీ దగ్గరకి. ఎలా వస్తాయో చెప్పటానికి ఉదాహరణ ఇచ్చాను అంతే అది. నా గొప్పేం కాదు అది. నా మానసికస్థితి యొక్క గొప్ప.

దాన్నే ఏం అంటాం, కొంతమంది మట్టి ముట్టుకుంటే బంగారం అవుతుంది. కొంతమంది బంగారాన్ని ముట్టుకున్నా మట్టి అవుతుంది అని. మన జీవితంలో చూస్తూ ఉంటాం కదా! కాని దానికి కారణం మానసికస్థితే. వాళ్ళ చేతుల్లో ఏం లేదు. ఆ మానసికస్థితిలో ఉంది.

---

భగవంతుడు మనకి ఇరవై నాలుగు గంటలు ఇచ్చాడు!
కోటీశ్వరుడు అయిన వాళ్ళకి ఇరవై తొమ్మిది గంటలు ఇచ్చాడు!
సైంటిస్ట్‌లకి నలభై రెండు గంటలు ఇచ్చాడు!
అంచేత వాళ్ళు ఎక్కువ పని చెయ్యగలుగుతున్నారు.

ఒప్పుకుంటారా ఇది?

మీకు ఎంత టైమ్ ఇచ్చాడో, యూనివర్శిటీ ఫస్ట్, క్లాస్ ఫస్ట్ వచ్చే వాళ్ళకి కూడా ఇరవై నాలుగు గంటలే టైమ్ ఉంది. ఫెయిల్ అయ్యే వాడికి ఇరవై నాలుగు గంటలే టైమ్ ఉంది.

**ఏమిటి తేడా? యూనివర్శిటీ ఫస్ట్ వచ్చిన వాడికీ, వీడికీ ఏమిటి తేడా?**

కాలాన్ని వినియోగించాడు.

వాడు ఎక్కువ తెలివైనవాడు మాష్టారు!

సైకాలజిస్ట్‌లు దీన్ని ఒప్పుకోవటం లేదు.

ఐన్‌స్టీన్ బ్రెయిన్‌ని ఎందుకయినా మంచిదని తీసి పెట్టారు. వాళ్ళు దాన్ని భూతద్దం పెట్టి చూశారు. ఇంకా చూస్తూనే ఉన్నారు. దాని రిజల్ట్ వాళ్ళకు ఏం వచ్చాయి అంటే, ఐన్‌స్టీన్ గూడా అతని బ్రెయిన్‌లోని సెవెన్ పర్సెంట్ మాత్రమే ఉపయోగించుకున్నాడు అని.

అంటే ఐన్‌స్టీన్ గూడా తన యొక్క బ్రెయిన్ యొక్క సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకోలేదు.

*అంటే మనం ఎంత వినియోగించుకుంటూ ఉండివుంటాం?*





అంచేత షార్ట్‌కట్ ఏదీ నేను మీకు చెప్పలేను అని చెప్పాను గదా, నో షార్ట్‌కట్స్! అవస్థపడాల్సిందే మీరు. ఆ కష్టపడటంలో మొట్టమొదట ఇప్పుడు నేను మీకు నేర్పింది ఏమిటి? వ్యవస్థ. కూర్చుంటే ఆ కూర్చునేటప్పుడు మీ ముద్ర ఉండాలి. ఈ గురువుల యొక్క జీవితచరిత్ర చదువుతూ ఉంటాం, సైంటిస్ట్‌ల యొక్క జీవిత చరిత్ర చదువుతూ ఉంటాం. గురువుల యొక్క జీవితచరిత్రలు, సైంటిస్ట్‌ల యొక్క జీవితచరిత్రలలో మొట్టమొదట మనం నేర్చుకునేది అదే.


**వెంకయ్యస్వామి** గురించి చదువుతాం. ఆయన చిన్నప్పుడు భూమి దున్నేవాడట. అప్పుడు ఆయనని చాలా అందంగా, అద్భుతంగా ఆయన్ని **పిచ్చి వెంకయ్య** అని పిలిచేవారు. ఎందుకంటే ఆయన చేసే పనులన్నీ పిచ్చి పిచ్చిగా ఉండేవి. ఎంచేతంటే అందరూ మూల పడేసిన వస్తువులు లైన్లో పెట్టటం లాంటివి చేసేవాడు. ఆయన నాగలి పట్టి ఎకరాలు ఎకరాలు దున్నితే, ఆ నాగలిగీత లైన్లో ఉండేదిట, ఒకే ఒక లైన్లో.

శ్రీరామశర్మ ఆచార్య, మా గురుదేవులు యోగవిద్య నేర్చుకోవటానికి ఒక చోటకి వెళ్ళారు. అప్పుడు ఆయనకి నేర్పినటువంటి యోగవిద్య ఏమిటంటే,

పళ్ళు తోముకోవటం ఎలా?
లెట్రిన్‌లు కడగటం ఎలా?

అదీ ఆయనకు నేర్పినటువంటి యోగవిద్య. ఆయన జీవితాన్ని చదవండి. ఆ రెండూ మనం కరెక్ట్‌గా చెయ్యం. అదీ మనం చేస్తున్నటువంటి తప్పు.

వ్యవస్థ ఆర్గనైజేషన్.



పండిత శ్రీరామశర్మ ఆచార్య

గాంధీగారి వద్ద యోగాభ్యాసము నేర్చుకునే కోరిక నాకు కలిగినది. సబర్మతీ ఆశ్రమానికి ఉత్తరము వ్రాసి కొన్ని నెలలు ఉండే అనుమతిని పొందాను. వెంటనే అచ్చటకు చేరుకున్నాను. రెండవరోజు నుండే నాకు పని అప్పగించారు. అది పాయిఖానాలను (latrines) కడుగుట, ఆశ్రమపు ముంగిలిని శుభ్రముగా నుంచుట. ఆశ్రమవాసులకు మొదట ఈయబడే నియమము చెత్తాచెదారము తీసివేసి తను ఉన్న స్థలాన్ని స్వచ్ఛంగా ఉంచుకొనుట. లెట్రిన్స్‌లను నేను చాలా జాగ్రత్తగా కడిగాను. కానీ నిరీక్షకునకు నా పని నచ్చలేదు. తప్పులను చూపించి నాచేత మరల కడిగించారు. శరీరాన్ని ఎంత శుభ్రముగా ఉంచుకుంటామో అంత శుభ్రముగా పాకీదొడ్డిని కూడా ఉంచాలి అన్నారు. అప్పటి నుండీ నిరీక్షకుని తృప్తి మేరకు నేను పనిచేశాను.

(పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య "ఆత్మకథ" నుండి.)

## ఏం ఆర్గనైజ్ చేసుకోవాలి?

**మీ జీవితాన్ని ఆర్గనైజ్ చేసుకోండి,**
**మీ కాలాన్ని ఆర్గనైజ్ చేసుకోండి.**

ఇక్కడ అది ఎలా ఆర్గనైజ్ చేసుకోవాలో మీరు నేర్చుకోండి. అంత కంటే ఇంకేం లేదు. సంఘటనలు ఎలా జరుగుతూ ఉంటాయో అని మొత్తం మేజిక్ చెప్పాను కదా!

ఆ ఆర్గనైజ్ చేసుకోవటానికి నా దగ్గరకు వచ్చిన వాళ్ళకు ఏదైనా ఒకటి చెప్తే చాలామంది ఏమంటారు అంటే "మా ఇంట్లో చేసుకుంటామండి సాధనలు!" మా ఇంట్లో చదువు కుంటామండి, మా ఇంట్లో ఉద్యోగం చేసుకుంటామండి అని ఎందుకు అనరో నాకు ఇంతవరకూ అర్థంకాలేదు.

"ఉద్యోగం మా ఇంట్లో చేసుకుంటామండి! ఎందుకు, మీరు ఉద్యోగం ఇచ్చేశారు కదా! మేం ఆఫీసుకి రావటం ఎందుకు?" ఇంకా తమాషా ఏమిటి? అసలు ఇండియాలో ఉద్యోగం చెయ్యం మేము, అమెరికాలో ఉద్యోగం చేస్తాం అంటాం. అదేంటో మరి ఇంట్లో చేస్తాం అనరు వాళ్ళు. కానీ సాధనలు ఇవంతా చెయ్యాల్సి వచ్చేసరికల్లా ఎక్కడ చేస్తారు? వంటింట్లోనో, పని చేస్తూనో.

**వంటపని చేస్తూ చేసుకోవచ్చా?**
**మొఖం కడుక్కుంటూ చేసుకోవచ్చా?**

ఈ పరమ మూర్ఖత్వం వల్ల నాశనం అయ్యాం మనం. మీరు ఏదైనా ఒక విషయాన్ని అడుగుతూ ఉన్నప్పుడు, ఒక విషయాన్ని చేస్తున్నప్పుడు ఆ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండండి.

ఇప్పుడు ఇంజనీరింగ్‌లో సీట్ కావాలి అన్నారు. మీ ఇంటి ప్రక్కన ఇంజనీరింగ్ సీట్ రాలేదు, ఎక్కడో సీట్ వచ్చింది. ఏం చేస్తారు? జాయిన్ అవుతారా జాయిన్ అవరా? ఏం ఎందుకు, ఇంటి ప్రక్కన రాలేదుగా? అంటే అక్కడ ఏది ఇంపార్టెంటు? ఇంజనీరింగా, ఇంట్లో ఉండటమా?


కానీ మిగతా వాటిలో మన ప్రవర్తన ఎలా ఉంటోంది? ఏది మీకు ఇంపార్టెంట్ అనిపిస్తోందో ఆ ఫలితాలే వస్తాయి. ఈ తప్పు చాలాసార్లు చేస్తాం మనం. చాలా జాగ్రత్తగా మీ మానసిక స్థితిని వెనక్కి మళ్ళించుకోవాలి.

ఒకరోజు కట్టెలు కొట్టే పని ఇయ్యబడినది. చేశాను. నిరీక్షకుడు వచ్చి కట్టెలు బాగానే కొట్టావు. కానీ అక్కడ పడివుండే చిన్న చిన్న చితుకులు ఎవరికైనా గుచ్చుకోవచ్చును. వాటిని జాగ్రత్తగా ఏరి వంట ఇంట్లోకి తీసుకొని వెళ్ళు, ఇంధనమునకు పనికి వస్తాయి అన్నారు. అట్లానే చేశాను. ఇదే పనిని చాలా రోజులు నాచేత చేయించారు. ఒక రోజున వేపచెట్టునుండి పళ్ళు తోముకొనుటకు వేపపుల్లతుంచి దంతధావనము చేసుకుంటూ ఉంటే ఆ రోజు నిరీక్షకురాలైన మీరాబహన్ చూచి, "అనవసరముగా అంత పెద్దపుల్లను ఎందుకు విరిచావు. ఒకవేళ విరిస్తే ఒకముక్క ఇతరులకు ఇవ్వవచ్చునుకదా!" అన్నది. అంతేకాక "ఉమ్మిని ఎక్కడ పడితే అక్కడకాక, కాలువలోనే ఉమ్మాలి" అన్నది.

(పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య "ఆత్మకథ" నుండి.)








**ఎప్పుడూ గూడా మీరు గుర్తుంచుకోవలసింది ఏమిటి అంటే లక్ష్యసాధన.**
**మనం అనుకున్నది జరగాలి కాని, మనం అనుకున్నది ఏమిటి,**
**అది ఎంత గొప్పది అనేది ఇంపార్టెంట్ కాదు.**

నువ్వు ఏదో ఒకటి అనుకున్నావు, అది జరగాల్సిందే, అది పూర్తవ్వాల్సిందే. అది పూర్తవ్వకుండా ఇంకో పని చెయ్యము!

చిన్న చిన్న విషయాలు, టీవీలో ఏదో ప్రోగ్రామ్ వస్తోంది. మంచినీళ్ళు త్రాగుతున్నాం, మంచినీళ్ళు త్రాగుతూ టి.వి దగ్గరకు వెళ్ళిపోతాం. వద్దు, మంచినీళ్ళు త్రాగి గ్లాస్ పెట్టి వెళ్ళండి. దానివల్ల మీరు నేర్చుకునేటటువంటిది, మనసుకి ఏం చెప్తున్నారు? నోర్మయ్!

చేస్తోన్నటువంటి పనిని పూర్తిచేసి అప్పుడు రెండోపనికి వెళ్ళండి.
అదొక మానసికస్థితి. ఆ మానసికస్థితికి ఎవరు దగ్గరగా ఉంటారో,
వాళ్ళు ఆటోమాటిగ్గా కోటీశ్వరులు అయిపోతారు.

*ఇది సంభవమేనా?*

పాల్టీషను, భారతదేశ స్వాతంత్ర్యం వచ్చినప్పుడు దేశ విభజన జరిగింది. తెలుసుకదా! దేశ విభజన జరిగినప్పుడు ఇటువేపు, అటువేపు గూడా చాలామంది కోటీశ్వరులు కట్టుబట్టలతో పరిగెట్టుకొచ్చారు. ఈ దేశంలో ఉన్నటువంటి కోటీశ్వరులు అటు వెళ్ళిపోయారు. అక్కడున్నటువంటి కోటీశ్వరులు ఇటు వచ్చేశారు. మళ్ళీ వాళ్ళు ఇక్కడ కోటీశ్వరులు అయిపోయారు.

కాని గవర్నమెంట్ వీళ్ళకు సైట్స్ ఇచ్చేయండి, పాపం చాలా బీదవాళ్ళు అని శాంక్షన్ చేస్తుంది. వాళ్ళు ఇంకాస్త బీదవాళ్ళు అయిపోతారు. ఆ సైట్ ఎవరికి పోతుంది?

**కొన్ని కొన్ని విలక్షణమైనటువంటి సిద్ధాంతాలు ఉన్నాయి.**

ఒక ఫేక్టరీ ఉంటుంది. ఫేక్టరీ చుట్టూ కొన్ని పెద్దపెద్ద భవనాలుంటాయి. ఆ భవనాల చుట్టూ ఆ భవనాలలో పనిచేస్తోన్నటువంటి కార్మికుల గుడిసెలు ఉంటాయి. నినాదం ఏమిటి? కార్మికులు గుడిసెల్లో ఉండకూడదు!

### అంచేత ఏం చెయ్యాలి?

ఆ కోటీశ్వరుణ్ణి నువ్వు మామూలు వ్యక్తిగా దింపి పారెయ్. వాడికి కావలసినటువంటి ఫ్రీడమ్ కానీ, వాడికి కావలసినటువంటి వనరులు కానీ నువ్వు ఇవ్వకు. వాడు ఫ్యాక్టరీ మూసేస్తాడు.

**మూసేస్తే ఏమవుతుంది? ఏమవుతుందో మీరు ఊహించి చెప్పండి!**

గవర్నమెంట్ ఆర్డరిచ్చి, ఓ ఉదాహరణగా గవర్నమెంట్ ఆర్డరిచ్చి మీరు పని చేసుకోండయ్యా, వర్కర్స్‌ని "మీరు పనిచేసుకోండి, వచ్చే లాభాలు మీరు తీసుకోండి" అని అంటే ఫేక్టరీ రన్ అవుతుందనా మీ ఉద్దేశ్యం?

గవర్నమెంట్ ఫ్యాక్టరీస్ అన్నీ లాసెస్‌లోనే ఉంటాయి అని తెలుసు కదా మీకు. తెలీదా? వాటినే ప్రైవేట్ ఇండస్ట్రీస్ రన్ చేసుకుంటాయనుకోండి, అవే ప్రాఫిట్‌లోకి వచ్చేస్తాయి. కారణం ఏమిటి?

**ఒక వ్యక్తి దాన్ని బాధ్యతగా తీసుకుంటాడు.**





అంచేత మీరు కోటీశ్వరులు అవ్వాలి అంటే మీరు మొట్టమొదట నేర్చుకోవాల్సినటువంటి లక్షణం ఏమిటి? బాధ్యత.

మీరు బాధ్యత తీసుకోగలుగుతున్నారా?

మనం ఉద్యోగ ప్రయత్నమే చేస్తున్నాం అంటే అసలు బాధ్యత వద్దనేగా?

మీ మానసిక లక్షణం ఉద్యోగాల మీద ఉందనుకోండి, అర్థం ఏమిటి?

మాకు బాధ్యత వద్దు, ఇంకోడు ఎవడో చేసుకుంటూ ఉంటాడు అనేగా!

"పది గంటలకు ఎవడు స్కూలు తెరుస్తాడో, వాచ్‌మెన్ ఉంటాడో ఉండడో, బల్లలు ఉంటాయో ఉండవో, ఫేనులు ఉంటాయో ఉండవో మాకు ఎందుకు? పదిగంటలకు రమ్మంటే పదిన్నరకి వస్తాం మేం." కారణం ఏం చెప్తాం, గేటు పడిపోయింది అని. లేకపోతే ఇంట్లో అప్పుడే బంధువులు ఎవరో వచ్చారు వాళ్ళతో కబుర్లు చెప్పుకుంటూ ఉన్నాం. అంచేత లేట్‌గా వచ్చాం!

### ఓనరనేవాడు ఏం చేస్తాడు?

అసలు ఇంటికి వెళ్ళడు వాడు. ఎప్పుడూ అక్కడే ఉంటాడు. తను ఉండే ఇంట్లో వాళ్ళెవరితోనూ "అబ్బా! నేను ఎంత అలసిపోయానో" అని చెప్పడు. అసలు ఇంకా పని పూర్తవలేదు గబుక్కున అన్నం పెట్టేసెయ్ మళ్ళా వెళ్ళిపోయి పని చేసుకుంటాను అంటాడు.

### ఉద్యోగస్తుడు ఏం చేస్తాడు?

"ఖర్మ!" స్టూడెంట్స్ జాయినయ్యారా లేదా, స్టూడెంట్స్ వచ్చారా లేదా, వచ్చిన స్టూడెంట్స్‌కి టీచర్సు పాఠం చెప్తున్నారా లేదా, ఇవంతా పట్టించుకోడు.

ఎవడు పట్టించుకుంటాడు? పెట్టినవాడు పట్టించుకుంటాడు. అంచేత లాభాలు వస్తే ఎవరికి వస్తాయి? ...... అంటే ఎంచేతన్నమాట? బాధ్యత తీసుకున్నాడు కనుక, లాభాలు గూడా వాడికే వస్తాయి.

అంచేత ఫస్ట్ పాయింట్స్ మీరు నేర్చుకోవలసింది వ్యవస్థ, బాధ్యత.

అవి మీ మెంటల్ మేకప్‌లోకి వెళ్ళాలి.

ఏ పని చేసినా ఇవి రెండూ ఉండాలి.

బాధ్యత తెలుసుకున్నాం! సరిపోదు. ఆ బాధ్యతకు కావలసినటువంటి వ్యవస్థ కూడా తెలుసుకోవాలి. ఈ రెండు లక్షణాలూ మామూలు వ్యక్తులకంటే మీలో చాలా ఎక్కువగా ఉండాలి.

**లేవు! నేర్చుకోవచ్చు, ప్రకృతిలో ప్రతిదీ నేర్చుకోవచ్చు.**

పరమ కిరాతకులు అయిన వ్యక్తులు మహర్షులుగా మారారు. అనేక ఉదాహరణలు ఉన్నాయి కదా! మామూలు వ్యక్తులు పరిస్థితుల యొక్క ప్రభావం వల్ల కిరాతకులుగా మారారు.

ఎలాగైనా మారిపోవచ్చు. మీరు ఎలా మారదల్చుకున్నారు అన్నది మీరు నిర్ణయించుకోవాలి. అంచేత మొట్టమొదట మీరు నేర్చుకోవలసింది ఏమిటి అంటే వ్యవస్థ.

నేను ఎమ్మెస్సీ కెమిస్ట్రీ చదువుతోన్నప్పుడు కోటేశ్వరరావు అని ఒక ఎమ్మెస్సీ స్టూడెంటు మేథమెటిక్సు చదువుతూ ఉండేవాడు. అతని గురించి ఒక సంఘటన మీతో చాలాసార్లు చెప్పాను. కానీ వ్యవస్థ గురించి చెప్పలేదేమో నేను.

ఒకరోజు మా క్లాసులు తొందరగా అయిపోయాయి. ఆ హాస్టల్‌లో రూల్ ఏమిటంటే ఒక రూమ్‌లో ఇద్దరుంటారు. రెండు ద్వారాలుంటాయి. ఒక ద్వారంవైపు నుంచి వస్తే ఒకడి పార్ట్ వస్తుంది. రెండోవైపు నుంచి వస్తే ఇంకొక పార్ట్ వస్తుంది. కాని గది ఒకటే. బెనారస్ హిందూయూనివర్శిటీలో ఆ సంవత్సరం కెమిస్ట్రీ, మేథమెటిక్స్ వాళ్ళిద్దరికీ కలిపి ఒక గది ఇవ్వటం ఒక ఆనవాయితీ. సరే నేను అతని రూమ్‌కి నేను వెళ్ళాను. ముసుగుపెట్టుకుని ఉన్నాడు కోటేశ్వరరావు. ఏమయ్యా నిద్రపోతున్నావా అని అడిగాను నేను. "ఆ!" అన్నాడు వాడు. నాకు ఎంతో నవ్వువచ్చింది.

కారణం ఏమిటి? నిద్రపోతున్నవాడు "ఆ" అంటే వాడు ఎలా నిద్రపోతాడు? అది ఏ సందర్భంలో ఆ కథ చెప్తానంటే నేను, మీరు ధ్యానం చేస్తున్నారా? "ఊ" అన్నారనుకోండి, నాకు అంత నవ్వు వస్తుంది. ఎంచేతంటే ధ్యానం చేస్తున్నవాడికి బాహ్య ప్రపంచం ఏం తెలీదు. ఊ అన్నారనుకోండి, "అబ్బో ఎంత గొడవగా ఉందో మాస్టారు!" అంటే అసలు మీరు ధ్యానం చెయటంలేదు. అది, ఆ విషయంలో చెప్పాను.

కాని మీకు సంబంధించిన విషయంలో అతని యొక్క తమాషా ఏమిటంటే, విరిగిపోయిన పెన్సిల్ ముక్కతో సహా ఖచ్చితంగా ఆర్డర్‌లో ఉండేది. అతనిని ఏదైనా ఒకటి అడిగాం అనుకోండి, అదుగో ఫలానా అల్మైరలో, ఉంటాయి కదా రెండు మూడు అల్మైరలు,

"ఫలానా అల్మైరలో, ఆ అయిదో అరలో, పదిహేనో పుస్తకం వెనకాతల,
మీకు ఆ విరిగిపోయిన పెన్సిలు ముక్క కనిపిస్తుంది"

అది ఖచ్చితంగా అక్కడే ఉంటుంది.

**వ్యవస్థ! ఆ వ్యవస్థ.**

మన వ్యవస్థ ఎలా ఉంటుంది, రోజూ చెప్పేటటువంటి పురుషసూక్తం కాని, మంత్ర పుష్పాంజలి కాని మళ్ళా ఆ క్షణానికి వెతుక్కోవలసిందే. అంచేత అది ఏ దేవాలయం అయినా మీకు ఫలితాలు ఇవ్వదు. ఎంచేతంటే వ్యవస్థ లేదు కనక. కాని రోజూ చేస్తూ ఉంటే ఏమవుతుంది అది, ఎంత అవ్యవస్థింగా ఉన్న వ్యక్తి అయినా రోజూ అది చేస్తున్నాడనుకో ఖచ్చితంగా అది వ్యవస్థలో పడుతుంది. అందుకు రోజూ చేయమనేది. అర్థమయ్యింది కదా!

అంచేత వ్యవస్థీకృతమైనటువంటి జీవితం.





ఇంతకీ దేన్ని వ్యవస్థలో పెట్టుకోవాలి మీరు, ఎలా?
జీవితాన్ని వ్యవస్థలో పెట్టుకోవటానికి మార్గం ఏమిటని?
మీ దగ్గరున్నటువంటి వనరులు ఏమిటి?
దేనితో మొదలెట్టాలి మీరు?

మన లక్ష్యం చాలా చిన్న లక్ష్యమే ఉంది. కోటీశ్వరులమే అవుదాం అనుకుంటున్నాం. మల్టీ మిలియనీర్స్‌మి అవుదామని మనకు ఆశలేదు. పెద్ద కోరికలు వద్దు మనకి. చాలా చిన్న కోరిక ఏమిటీ అంటే కోటీశ్వరులు అవుదామని. మరి అవ్వాలంటే పెట్టుబడి పెట్టాలి కదా! మీకు ఉందా లేదా? కోటీశ్వరులం అవుదాం అనుకునేటటువంటి వ్యక్తులకి పెట్టుబడి కావాలి కదా!

మరి లోన్‌కి ఎవరి దగ్గరికి అప్లయి చేద్దాం? చంద్రబాబు నాయుడా? వాజ్‌పేయికి అనుకుంటే, ఇప్పుడు గవర్నమెంట్ పడిపోయింది, కొత్త గవర్నమెంట్ వస్తే తప్ప మనం లోన్ అప్లయి చేయలేం. వరల్డ్ బ్యాంక్‌కి వెళ్ళచ్చేమో! అందరం అక్కడి నుంచే లోన్‌లు తెస్తున్నాం. చివరికి మన ఆంధ్రా, మన ఇండియా మొత్తం గూడా వరల్డ్ బ్యాంక్‌కి తాకట్టు అయిపోతుందేమో! తెలీదు అది ఏమవుతుందో! అది అంత సీరియస్‌గా తీసుకోకండి. మరి ఆ పని చేద్దామా అని. లేకపోతే నారాయణరావు గారిని అడుగుదాం. రూమ్ ఇచ్చారుగదా ఆయన, లోన్, పెట్టుబడి గూడా ఇస్తారేమో ఆలోచిద్దాం.

ఎవర్నడుదాం లోన్, పెట్టుబడి? పెట్టుబడి ఏమిటని?

మనం సమయము, శ్రమ తప్ప ఇంకేం పెట్టుబడీ పెట్టక్కర్లేదు.
మీరు అది ఎప్పుడూ గుర్తుంచుకోండి.
బయట వాళ్ళ దగ్గర్నుంచి నువ్వు డబ్బు తెచ్చుకున్నావు అంటేనే ఫినిష్ నువ్వు!
అంచేత మీరు వ్యవస్థీకృతం చేసుకోవలసింది ఏమిటీ అంటే మీ కాలాన్ని

సరే ఒంటిగంటకి హారతి పూర్తయింది. నాలుగు గంటలకి మాస్టారు వస్తానన్నారు. యాజ్ యూజువల్ రారు. పొలిటికల్ లీడర్సు, గురువులు టైమ్‌కి రారుగా! మరి మీరేంచేశారు? ఆ తపన, ఆ ఆవేదన! ఒంటిగంటకి వెళ్ళాం మనం, భోజనం చేశాం. నాలుగు గంటలకి మాస్టారు చెప్తాం అన్నారు. అంటే మీకు టైమ్ ఎంత మిగిలింది, త్రీ అవర్స్. ఏం చేశారు ఆ త్రీ అవర్స్? డిస్కస్ చేసుకున్నారు, వెరీగుడ్! ఆ డిస్కషన్ రిజల్టు ఏమిటి? అది ఒక యాస్పెక్ట్.

# విశాల దృక్పథం

ఇంకొక యాస్పెక్ట్ ఎప్పుడూ మనం ఎక్కడ చాలా తప్పు చేస్తాం అంటే గ్రూప్ యాక్టివిటీ ఉండదు. మీరు చూస్తూనేవుంటారు.

బట్టల షాపులన్నీ ఒకచోట ఉంటాయి.
హోటల్స్ అన్నీ ఒకచోట ఉంటాయి.
మెడికల్ షాప్స్ అన్నీ ఒకచోట ఉంటాయి.
**హాస్పిటల్స్ అన్నీ ఒకచోట ఉంటాయి. అది అబ్జర్వ్ చేశారా?**
ఇనుము యొక్క కణాలన్నీ గూడా ప్రకృతిలో ఒకచోట ఉంటాయి.
రాగియొక్క కణాలన్నీ ప్రకృతిలో ఒకచోట ఉంటాయి.

*ఇదంతా ఏం చెప్తోంది మీకు?*

*వ్యవస్థ!*

*ఇంకా ఏమైనా చెప్తోందా? వ్యవస్థ కరెక్టే! అది ప్రకృతి యొక్క వ్యవస్థ.*

ఒకేరకమైన వస్తువులు ఒకచోట చేరతాయి అంటే అర్థం ఏమిటి,
ఒకేరకమైనటువంటి భావాలన్నీ గూడా ఒకేచోట చేరతాయి.
అంచేత మీరు ఎటువంటి వాళ్లతో చేరాలి? ........
అంచేత ముందు ఒక క్లబ్ మీరు పెట్టుకోవాలి. ఆ క్లబ్ పేరు ఏం చెప్తాం,
**"మల్టీ మిలియనీర్ క్లబ్"**
అని పెట్టుకోవాలి మీరు. అంతేగా!





క్లబ్ అవుతే పెట్టేసుకుంటాం దానికేం ఉంది. పేరే కోటేశ్వరరావు. ఎక్కడున్నాడు? పేరు కోటేశ్వరరావు. ఎక్కడుంటాడు? ........ ....... తప్పు అక్కడ ఎక్కడ జరుగుతోంది, పేర్లలో ఏం లేదు. ఆ క్లబ్‌లో ఏం లేదు, క్లబ్‌కి మీరు ఏదైనా పేరు పెట్టుకోండి. క్లబ్‌కెళ్ళాడు అంటే అర్థం ఏమిటి? ఆ క్లబ్‌లో ఏ సంఘటనలు జరుగుతాయో వాటిమీద వీడికి ఇష్టం ఉంది. ఇంక వాడు ఆఫీసునుంచి ఇంటికి గూడా వెళ్ళడు, ఆ క్లబ్‌కి పరిగెడతాడు. క్లబ్ కెళ్ళాక అతను ఇంటికి రాడు కదా!

అనంతపూర్‌లో మేమున్నప్పుడు ఏదైనా అవసరం వస్తే ఆఫీసర్స్ క్లబ్‌కి వెళ్ళేవాళ్ళం. ఆఫీసర్సు ఆఫీసులో ఉండేవాళ్ళు కాదు, ఇంట్లోనూ ఉండే వాళ్ళు కాదు. టేబుల్ టెన్నిస్ ఆడుతూనో, ఏదో చేస్తా వాళ్ళు ఆ ఆఫీసర్సు క్లబ్‌లో ఉండేవాళ్ళు. అంచేత వాళ్ళతో ఏదైనా పనుంటే ఎక్కడకి వెళ్ళి చేయించు కోవాలి? అర్థమయిందిగదా! అంటే క్లబ్ అనే పాయింట్ మీకు అర్థమవుతోందా, నేను ఏ ఫీలింగ్ మీకు ఇవ్వదల్చుకున్నానో? మీరు ఎక్కడున్నా ఆ స్థితిలో ఉండాలి.

ఒక రిచ్‌మేన్, వాడి యొక్క పేదతనంలో గూడా వాడు
రిచ్ అయిన పేదవాడుగా ఉంటాడు.

ఆ రిచ్‌నెస్! క్లబ్ అంటే అది నా ఉద్దేశ్యం. మన ఆలోచనలన్నీ గూడా ఆ విషయంలో అలా రిచ్‌గా ఉండాలి. ఆ క్లబ్‌లో ఉన్నాం అన్నమాట. అంచేత మనం ఏం చేశాం, గురుసత్తా అని గురువులకో క్లబ్ పడేశాం. అంతేగదా అదీ చేసింది మనం అక్కడ. భౌతికంగా మన కంటికి కనిపించే సింపుల్ నియమం గురువులకి కూడా వర్తిస్తుంది. అందరికీ వర్తిస్తుంది.

***అంచేత మీరు ఒక రిచ్ క్లబ్‌లో జాయినయితే మీ మాటలు గానీ, మీ చేతలు గానీ ఏ లెవెల్‌లో ఉండాలి!***

రెండు వందల రూపాయలు పెట్టి ఏదో చెయ్యాలి!
అమ్మో రెండువందలా!

**ఇంక నువ్వేం రిచ్ అవుతావ్. రెండు వందలేగా, ఎలాగో అలా వస్తాయి.**

"నా జేబులో ఒక నయాపైసా లేదు, కాని నేను చేసేటటువంటి పన్లన్నీ గూడా కోట్లతో
ఉండేటటువంటి ప్రణాళికలే. వేయటమే కాకుండా దాన్ని నేను సాధిస్తాను."

అది ఎలాంటి ఆలోచన అది, ఒక కోటీశ్వరుడికి ఉండేటటువంటి ఆలోచన. ఇవి నిజంగా ఒక వ్యక్తి యొక్క (పూజ్యగురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య) ఆత్మకథలో ఆయన వ్రాసుకున్నటువంటి వాక్యాలు. అలా కోట్ల కోట్ల కోట్ల రూపాయల ప్రణాళికలు ఆయన వేశాడు, చేస్తున్నాడు. ఆయన వెళ్ళిపోయిన తరవాత గూడా ఆ ప్రణాళిక ఇప్పటికీ జరుగుతున్నాయి. ఎంచేత? ఆయన యొక్క ఆలోచనల యొక్క రిచ్‌నెస్ అది. అది అర్థం చేసుకోండి మీరు.

# నిర్విరామ కృషి

**రిచ్‌నెస్ అనేదాన్ని ఆపాదించలేం అది. అది వస్తుంది. తెచ్చుకోవచ్చు,**
**మీ మీద సూపర్ ఇంపోజ్ చేయను.**

***ఎవడైనా నాకు ఇస్తే డబ్బు బావుండును అనుకునేవాడు అడుక్కునేవాడా, ధనవంతుడా?***

"ఎవడైనా ఇస్తే బావుండును నాకు!" అడుక్కునేవాడేగా!

అంచేత ధనవంతత్వము అనేటటువంటి మాట, మరి నాకు తెలీదు దాన్ని ఏమంటామో, కానీ ఆ భావం అర్ధమయ్యింది గదా! ఆ రిచ్‌నెస్ అనేది రావాలంటే మొట్టమొదట మీకేం అలవాటవ్వాలి?

**ఇవ్వటం రావాలి.**

ఇవ్వటమే గదా మా అమ్మదో, మా నాన్నదో గోల్డ్ వాచీ ఉంది. అదేదో ఉంది. అది తీసుకుని ఇచ్చేస్తాను అంటే దాన్ని రిచ్‌నెస్ అనం. దాన్ని దొంగతనం అంటాం. "మా అమ్మదేగా ఇచ్చాను మాష్టారూ!" వద్దు. మీది అనేది ఏమైనా ఉంటే అది ఇవ్వండి.

**మీది ఏం ఉంది?**
**మీది అని చెప్పకోవటానికి మీ దగ్గర ఏదైనా ఉందా?**

శ్రమ, కాలము మీవే. అది పెట్టుబడిగా పెట్టుకోండి.
అది అర్థం చేసుకోండి.
శ్రమ, సమయము దెన్ని మీరు నాటుకోండి.





శ్రమ, సమయము ఏటిని మీరు నాటటం నేర్చుకుంటే, ఏళ్ళకి ఎప్పుడూ చెప్తూ ఉంటాను కదా, కంప్యూటర్స్ ఉన్నాయి. రిపీటెడ్‌గా ఎందుకు చెప్పేది అంటే ఎలా ఆ అకేషన్ మిస్సవుతావెమో అని. నిరంతరం నేను కంప్యూటర్స్ ప్రాక్టీస్ చేసుకోండి అని చెప్తానే ఉంటాను. అప్పుడు కరెక్ట్‌గా నేర్చుకోలేదు. ఇప్పుడు కంప్యూటర్ నేర్చుకుందాం అని మనుష్యులు వస్తున్నారు, కంప్యూటర్ సెంటర్ పెడదాం అంటే నేర్పేవాళ్ళు లేరు. ఇప్పటికి ఆరుగురు తిరిగివచ్చి వెళ్ళారన్నారు నారాయణరావుగారు. ఎందుకు అంటే అక్కడున్నటువంటి వ్యక్తికి అవగాహనలేదు దాని గురించి.

మూడేళ్ళు వాళ్ళు అక్కడ ఉన్నారు. కంప్యూటర్‌లు ఎదురుగుండా ఉన్నాయి, వీళ్ళు ఎదురుగుండా ఉన్నారు. చెక్క భజనలు చేస్తూ కుర్చున్నారు. కోపట్టం లేదమ్మా, మీరు ఎలా తప్పు చేస్తున్నారో చెప్తున్నాను నేను. ఎంచేతంటే మీ తప్పులు మీకు ఎత్తి చూపించకపోతే ఇంకొకళ్ళు ఎవరూ మీకు మీ తప్పులు చెప్పరు. అందరూ మీరు చాలా మంచివాళ్ళు అంటారు, ఏం లాభం? మీరు ఎదగరు. చేసిన తప్పులు అవి. మరి అక్కడ ఏం చేశారు?

శ్రమ, సమయము రెండూ ఉన్నాయి. ఇప్పుడు
రెండువేలుకి దగ్గర పడ్డాం.

***ఇప్పుడెక్కడ నేర్చుకుంటాం?***

నేర్చుకోండి ఇప్పుడైనా! ఇప్పుడు రాత్రీ పగలూ నేర్చుకోండి. బయట ఎవడైనా ఒకడు ఆ ఇంగ్లీష్ డి.టి.పి ఏదో ఒకటి నేర్చుకోండి, ఆ నేర్చుకుని వచ్చింది ఇక్కడి వాళ్ళు రాత్రీ పగలూ ఎందుకు నేర్చుకోలేరు?

రాత్రీ పగలూ ఎందుకు
నేర్చుకోలేరు అనేటటువంటి
మానసికస్థితి మీకు రావాలి. అది
నేను చెప్తే రాదది. అది వస్తే
మిమ్మల్ని రిచ్ పీపుల్‌గా
మార్చడానికి ఎవ్వడూ ప్రపంచంలో
ఆపలేడు. మీరు అది అర్థం
చేసుకోండి.

It is a psychological state.

# కృతజ్ఞత

"నేనేం చేయలేను. నన్ను ఎవడూ లైక్ చేయటం లేదు.
నన్ను ఎవడూ ప్రేమించటంలేదు!"

**నువ్వు ఎందుకు అడుక్కోవటం ప్రేమని?**

నిన్ను ఎవడూ ప్రేమించటం లేదు! అడుక్కుంటే, నువు నన్ను ప్రేమించు అంటే అది జాలి చూపించినట్టు అవుతుంది. ప్రేమించినట్టు అవదు. చాలామంది పిల్లలకి ఆ జాడ్యం ఉంది.

**మా అమ్మా నాన్నా వాళ్ళు నన్ను ప్రేమించటంలేదు!**

ప్రేమించకపోతే నువ్వు ఇంతవాడివి ఎలా అయ్యావు?
అమెరికాలో అక్కడలాగా రోడ్డు మీద పడేసుంటే?
ఆహో, ఇంకా ఏదో ప్రేమలు కావాలిట!

**ముందు అది వదులుకోండి. ఆ నీచత్వం వదులుకోండి.**

తల్లితండ్రులు మీకు చాలా పెట్టారు. ఆలోచనా విధానంలోనే తేడా అది. కృతజ్ఞత చూపించటం అనేది రిచ్‌నెస్‌కి మొదటి మార్గం,
మొట్టమొదట మార్గం అదే.





ఎప్పుడయితే కృతజ్ఞత చూపించుకుంటావో,
గురువుకి గురుదక్షిణ ఇస్తావో నువ్వు ఎదుగుతావు.

మొత్తం మహాభారతంలో పాండవులు, కౌరవులు మధ్య గురుదక్షిణ ఇచ్చినవాడు ఎవడు? ఏకలవ్యుడు. ఇంక, ఇంకొకడు ఇచ్చాడు, అర్జునుడు. ఇంక ఎవడూ అసలు గురువుని గురుదక్షిణ కావాలా అని అసలు అడగలేదు. నాకు తెలీదు ఎక్కడైనా మహాభారతంలో ఉందేమో! మిగతావాళ్ళు ఎవరూ అడగలేదు.

**ఎందుకు అడగలేదు?**

"మేం ఫీజు ఇచ్చాం కదా, మా తాత భీష్ముడు ఉన్నాడు కదా! ద్రోణాచార్యుడికి, గతి లేకుండా తిరుగుతున్నవాడికి తిండి పెట్టాడు. ఆయుధాలు అవీ మాకు నేర్పకపోతే ఏం చేస్తాడు, ఛస్తాడా? మేం ఎప్పుడు వెళ్తామో, అప్పుడు చెప్పాలి కాని, ఆయన టైమప్పుడు చెప్తానంటే ఎట్లా?" అనేటటువంటి మానసిక స్థితి.

**మరి అర్జునుడికి?**

"నాయనా నీ దగ్గర నేను నేర్చుకున్నాను. నీకు తిరిగి నేను ఏమి ఇవ్వగలను?"

తల్లితండ్రులు మనకి ఈ శరీరాన్ని ఇచ్చారు. మనల్ని వదిలేసినా ఫర్వాలేదు.
శరీరం అంటూ ఉంది కదా! ఈ శరీరమే లేకపోతే ఏం చేస్తారు?
తరవాత రోడ్డు మీద పడేశారనుకోండి, అయినా మీరు వాళ్ళకి కృతజ్ఞత చూపించాలి.
లేకపోతే ఈ శరీరమే ఉండేది కాదు మీకు. ఇంక మీరు ఏం చెయలేరు.

**వెధవశరీరం లేకపోతే ఇంకా బావుండేది!**

అంతకంటే పరమ దరిద్ర్యకరమైనటువంటి ఆలోచనేం ఉండదు.
అందుచేత భారతజాతి నాశనం అయిపోతోంది.
నెక్స్ట్ జనరేషన్ యూత్‌కి ఈ లక్షణాలున్నాయి.

తల్లితండ్రులు మమ్మల్ని ప్రేమించటంలేదు! మాకింకా డబ్బులిచ్చేయటంలేదు!
ఇంకా ఇంకా డబ్బులిచ్చేయటం లేదు!
వాళ్ళు ఏ పరిస్థితుల్లో ఉన్నారో తెలిసికూడా.

ఎందుచేతంటే నాకు తెలుసున్నంతవరకూ భారతదేశంలో తల్లితండ్రులు వాళ్ళకి ఉంటే, పిల్లలకు ఇవ్వకుండా ఉండరు. నాకు తెలుసున్నంతవరకూ. ఇవ్వటంలేని తల్లితండ్రులని నేను అసలు చూడలేదు.

మొట్టమొదటే అసలు, తోటకూరనాడే కథ తెలుసా? ఏమిటి కథ, తోటకూరనాడే కథ ఏమిటి? ......

అంచేత తోటకూరనాడే, పుట్టినప్పుడే అసలు వాళ్ళకి చదువుకి ఫీజు కట్టకుండా, బట్టలు తొడక్కుండా, పాలు పట్టకుండా ఉండి ఉంటే, అప్పుడు ఒక బిచ్చగాళ్ళకు పెట్టినట్టు పెడితే, ఎప్పుడు పెడతారా అని ఆశించేవాళ్ళేమో!

మన ఆలోచనాస్థితిలో ఉన్నటువంటి నైచ్యప్రియత, కుభ్జితత్వము, కృతఘ్నత లేనితనము, ఎంత భయంకరంగా భారతజాతిలో ఉందో ఆలోచించుకోండి. ఇది పోగొట్టుకోవాలి మీరు.

> తల్లితండ్రులు మాకు ఏమిచ్చారు అని గాదు. తల్లితండ్రులకి ఇంక మేం ఏమివ్వగలం? వాళ్ళది మేం తిన్నది చాలు. మీరు ఆలోచించండి, మీరు కదలలేని స్థితిలో ఉన్నప్పుడు, చిన్నపిల్లవాళ్ళగా ఉన్నప్పుడు నుంచి 5 ఏళ్ళ వరకో 6 ఏళ్ళ వరకో మిమ్మల్ని పోషించినప్పుడు పోషించారు.
>
> "ఏం పోషించారు, మమ్మల్ని ఎందుకు కన్నారు?" ఇది మన ప్రశ్నలన్నీ, ఈ ప్రశ్నించే రోగాలంతా ఎందుకు వస్తాయో తెలుసా, "పని చెయ్యకుండా, ఏమీ చెయ్యకుండా, మేం కూర్చుని తింటాము!"

అయినా పాపం వాళ్ళు మీమీద ఎందుకు వెంపర్లాడుతున్నారంటే ప్రేమ ఉంది కనక. పోతే పో అన్నాడనుకో ఒక్కసారి ఒక తండ్రి, I would have feel very happy. (నేను చాలా సంతోషించి ఉండేవాడిని) అసలామాట అనండి అంటాను నేను తల్లితండ్రుల్ని. ఎవ్వరైనా ఇంట్లో మీ పిల్లలు ఆ మాట అన్నారా,

"గెంటి పారెయ్యండి వాళ్ళని. చూద్దాం వాడు ఎక్కడకి పోతాడో?"

ఎక్కడకు పోతావు? ఫోజులంతా. కానీ ఆ ఫోజులున్నవాడు ఎదగడు. ఎక్కడికి పోయినా వాడు అడుక్కునే తింటాడు.

ఎంచేత అడుక్కుతినటమే?

నన్ను ప్రేమించు!                "ప్రేమించబడేటట్టు చేసుకో!"

ఎవర్ని ప్రేమిస్తాం మనం? ఎవడితో ఉపయోగం ఉంటుందో వాణ్ని ప్రేమిస్తాం. ఖచ్చితంగా ఉపయోగంలేని వాణ్ని ఎవ్వడూ ప్రేమించడు.





> **గురువు మీద మాకు అఖండమైనటువంటి, అచంచలమైనటువంటి భక్తి ఉంది!**
>
> నా శ్రాద్ధం! గురువు మీదేంలేదు. గురువు ఇచ్చేటటువంటి అనుగ్రహం మీద ఉంది మీకు. గురువు దగ్గర మీకు చెప్పేటటువంటి విద్య లేకపోతే, గురువు మిమ్మల్ని ఉద్ధరించలేకపోతే అసలు వాడి జోలికే వెళ్ళరు మీరు.

ఉద్ధరించలేని గురువేం చేస్తాడు? అడుక్కుతింటాడు. అంతేకదా!

ఆ అడుక్కుతినే గురువులేంచేస్తారు?

శిష్యుల ప్రకారం నడుస్తూ ఉంటారు. శిష్యులకి ఏది కావాలో అదే చెప్తారు. శిష్యులు చేసేటటువంటి తప్పుని ఎత్తి చూపరు. పరస్పరం భావయంతః ఒకళ్ళనొకళ్ళు భలేగ మోసం చేసుకుంటూ ఉంటారు.

సినిమాల్లో చూపిస్తారు చూసారావాళ్ళు, కౌగలించుకుంటారు. మళ్ళా మనకు తెలీదేమో, నిజంగా కౌగలించుకొంటున్నారు అనుకుంటామేమో అని కౌగలించుకుంటూ వాళ్ళు ఏంచేస్తారు? "వెధవ వాడేదో ప్రేమించాం అనుకుంటున్నాడు" అని ప్రక్కనున్న వాడికెవరికో ఓసారి కన్ను అలా నొక్కి తీస్తారు. అంతే ఇదంతా నటనతే.

ఈ గురు, శిష్య సంబంధాలు అంతే. గురువు అలా చెప్పి ఏమనుకుంటాడు వాణ్ణి మోసగిస్తున్నానని. శిష్యుడేమనుకుంటాడు గురువు పేరుమీద నేనేదో చేసుకుంటున్నానని. తేడా అర్థమవుతోంది కదా!

ఈ మోసగించుకోవటం అనేది మీరు మానేయండి. ఖచ్చితంగా సంబంధ బాంధవ్యాలలో ఉన్నటువంటి ఇచ్చి పుచ్చుకోవటం అనేటటువంటి దాన్ని స్పష్టంగా గుర్తుంచుకోండి. ఏ సంబంధ బాంధవ్యమైనా అంతే.

ఈ స్నేహితుడు నాకు చాలా మంచివాడు! ఎందుకు ఆ స్నేహితుడు చాలా మంచివాడు? నువ్వు చెప్పిన దానికి తందానా అంటాడు. నువ్వేదో చెప్తే అది తప్పన్నాడనుకో ఇంక వాడు స్నేహితుడేకాదు. "వాడు అలా అంటాడా, వాడు వెధవ!" అర్థమైందా?

అంచేత మొట్టమొదట నేను చెప్పింది, బాధ్యత.

రెండోది వ్యవస్థ.

మూడోది మానసికస్థితి. రిచ్‌నెస్ అనేటటువంటి మానసిక స్థితి మీలో రావాలి.

తరవాత ఆ మానసిక స్థితి దేనివల్ల వస్తుంది? కాలాన్ని శ్రమను కరెక్ట్‌గా ఉపయోగించుకోగలగటం. ఇవి ఇప్పుడు ఇవాళ చెప్పినటువంటి పాయింట్స్.

మళ్ళీ దొన్ని చెప్పన్నేను గుర్తుంచుకోండి.

మొట్టమొదట మీరు నేర్చుకోవాల్సిందేమిటంటే వ్యవస్థ. ఫస్ట్ ఆర్గనైజేషన్.

కరెక్ట్‌గా లైన్లో కూర్చోవాలి, లైన్లో నడవాలి. ఏమి చేసినా.

మిలట్రీకి మనకీ అదే తేడా! మిలట్రీ ఖచ్చితంగా సక్సెస్‌ఫుల్ అవుతుంది. ఏదైనా మనం చేయలేనప్పుడు, చేతకాక చేతులు ఎత్తేస్తే ఎవర్ని దింపుతాం మనం? మిలట్రీని దింపుతాం. మిలట్రీని దింపగానే మనకి తెలుసు గ్యారంటీగా ఎంత పెద్ద గందరగోళం అయినా కంట్రోల్ అయిపోతుందని.

ఏమిటట మిలట్రీకి మనకీ తేడా? అర్థమవుతోంది కదా!

అంచేత ఇది మీరు నేర్చుకోవలసింది. అది నేర్చుకుని వెళితే మీరు ఎక్కడున్నా సక్సెస్ అవుతారు. నేను మీ వెనకాతల ఉండక్కర్లే. నేను ఎక్కడ మీ వెనకాతల ఉండాల్సి వస్తుంది అంటే, మీరు జారుతూ ఉంటే, తప్పు చేస్తున్నారు మీరు ఇక్కడ అని చెప్పాల్సి ఉంటుంది.

ఇంకొకటి ఏం చెప్పాను?

*రిచ్‌గా ఉండేటటువంటివాడు ఏమీ అడుక్కోడు.*

He never ask. ఇస్తాడు.

అంచేత ప్రేమ కావాలి!

ఏం చెయ్యాలి, ప్రేమకావాలి అన్నవాడు. ప్రేమలేదు. నువ్వు ముందు ప్రేమించు!

నువ్వు ఏది ఇస్తావో ప్రకృతి అదే నీకు ఇస్తుంది. అంచేత నువ్వు ప్రేమరాహిత్యం అయినటువంటి స్థితిలో జీవిస్తున్నావు అంటే అర్థం ఏమిటన్నమాట, నువు ఖచ్చితంగా ప్రేమించటంలేదు. నువు హక్కుని కోరుతున్నావు. ప్రేమ ఒక్కదానిని *You can't demand.*

అందుకే పాపం బిజినెస్ పీపుల్ ప్రతీదానికీ ఉద్యోగస్తుల్ని పెట్టుకోగలరు. కానీ వాళ్ళ పెళ్ళాల్నీ, వాళ్ళ పిల్లల్నీ ప్రేమించడానికి **వాళ్ళ** బదులు ఇంకోకళ్ళని పెట్టమను? ఏమో! ఆ రోజూ వస్తుందేమో నాకు తెలీదుకానీ, **అసంభవం** కదా **అది**. చెయలేం అది.

ప్రేమ అనేది దానంతట అది రావలసిందే తప్ప, నువ్వు అడుగుతే వచ్చేది దయ అవుతుంది. జాలి అవుతుంది.

*ఎప్పుడూ కూడా జాలిని ఖచ్చితంగా భరించకండి. అది గూడా అలవాటు చేసుకోండి మీరు. జాలివద్దు మనకి. మన మీద ఎవ్వరూ జాలిపడవద్దు.*





ఓ సినిమా చూశాను నేను అమితాబచ్చన్‌ది. ముగాడు అనుకుంటా తెలుగులో తీశారు. బాంబే ఒడ్డున చిన్న కుర్రాడు బూట్ పాలిష్ చేస్తూ ఉంటాడు. వాడు బూట్ పాలిష్ చేస్తూ ఉంటే ఒకడు ఇలా డబ్బు విసురుతాడు. నిజంగా జరిగిన కథే అది. హాజీ మస్తాన్ కథే అది. హాజీ మస్తాన్ ఎవరో తెలుసు కదా! ఎవరు హాజీమస్తాను? అతని ఫొటో ఎవడూ చూసి ఉండడు. కాని అతని పేరు అందరికీ తెలుసు. ఇందిరాగాంధీ కూడా అతని పార్టీలకు వెళ్ళేదని అనుకునేవారు.

వాడి చరిత్ర ఏమిటి అంటే బూట్ పాలిష్ చేసేవాడు చిన్నప్పుడు. బూట్ పాలిష్ చేస్తూ ఉంటే ఓ ఇద్దరు వ్యక్తులు కారు దిగివచ్చారు. బూట్ పాలిష్ చేయించుకొని, వాణ్ణి చూసి జాలిపడి, పది రూపాయల నోటు విసిరి ఉంచుకో అంటారు. తను తీసుకొనే రూపాయో ఎంతో తప్ప మిగతావి వద్దంటాడు.

ఆ ప్రక్కనున్నవాడు వాడో పెద్ద స్మగ్లరు. దాన్ని అబ్జర్వ్ చేసి, వాడు చెప్తాడు, "వీణ్ని జాగ్రత్తగా గమనించు, వీడు ఖచ్చితంగా చాలా గొప్ప వాడవుతాడు."

*ఆ కేరక్టరు! ఉందా మీకా కేరక్టరు? ఎవడైనా ఉత్తినే ఇస్తేస్తే అడుక్కునేనా!*

లాటరీ టికెట్టు గురించి చెప్పానుకదా, లాటరీలు అభివృద్ధి చెందుతున్న దేశంలో అడుక్కునే వాళ్ళు ఎక్కువుంటారు. ఎందేత, వాడో రూపాయి, వాడో రూపాయి, వీడో రూపాయి. మీ రూపాయలేగా వాడు తీసివ్వేది.

*అంటే అర్థమేమిటి!*

నువు శ్రమపడకుండా, ఇంకోళ్ళ శ్రమను నేను ఉపయోగించుకొంటాను అనేటువంటి నీచత్వము ఉన్నంత వరకూ అడుక్కునే వాళ్ళ సంఖ్య పెరుగుతూనే ఉంటుంది. మనం ఆ నీచత్వం నుంచి బయటపడదాం.

*యూత్‌కి కావలసినటువంటి, నేర్చుకోవలసినటువంటి, పాఠాలివి. మీకు చదువు వచ్చినా రాకపోయినా ఏం ఫర్వాలేదు ఇవి ఉండాలి.*

కాని మాకు చాలా అభిమానం ఉంది మాష్టారు, అంచేత **మేం** అడుక్కోలే**నం**, అది చేయ**ం**, ఇది చెయ్యం, అంచేత ఆకలితో చచ్చిపోతాం!

*అంతకంటే పరమ మూర్ఖులు ఎవరూ ఉండరు. అవసరమైనప్పుడు అడుక్కో!*

నెపోలియన్ పేరు విన్నారు కదా! ఎవడు నెపోలియను?

ఒక పొట్టివాడు వస్తూవుంటాడు, ఈటీవీలో. నెపోలియన్ వాడి పేరు. ఈటీవీలో ఒక పొట్టివాడు. వాడా అని?

ఎవడు నెపోలియను? పేరు విన్నారా నెపోలియను పేరు?

ఫ్రెంచిలో ఒక విప్లవాన్ని తీసుకొచ్చినటువంటి, చాలా పొట్టివాడు. వాడూ పొట్టివాడే నెపోలియను కూడా. అతను చిన్నప్పుడు చాలా, డబ్బుకి దానికి ఇది లేక ఏదో అప్పు చేసి తింటూవుండేవాడు. తను ఎవరి దగ్గరయితే అప్పుచేశాడో, వాళ్ళకి ఇరవైనాలుగు సెంట్లు ఎంతో బాకీ పడ్డాడు. తీర్చలేదు. అయిపోయాడు, నెపోలియను అయిపోయాడు. రాజయిపోయాక ఆ దేశాన్ని, ఎక్కడవుతే తను చదువుకొన్నాడో చిన్నప్పుడు, ఆ దేశాన్ని కూడా గెలుచుకొని వెళ్ళాక, ఆవిడ దగ్గరకి వెళ్ళాడు. "అప్పుడు నేను నీ దగ్గర అప్పు పెట్టాను నేను, అది తీర్చు!" అది గుర్తుంచుకోవడం గొప్ప ముందు. తీర్చటం తరవాత సంగతి. ఇక్కడ ఆ దారమ్మట ఎందుకులే వెళ్ళటం మనం? మిగిలింది ఏదో మిగిలిందిలే,

ఆ మానసిక స్థితి. అర్థమవుతోందా ఆ మానసికస్థితి? అంచేతే నెపోలియన్ గొప్పవాడయ్యాడు.

ఎగ్గొట్టాలి అనుకోలేదు, లేదు అప్పుడు పాపం. అతని దగ్గర నిజంగానే లేదు. తిన్నాడు. అప్పు చేసే తిన్నాడు. ఆవిడ దయ మీదే బ్రతికాడు. అదీ తప్పులేదు.

బ్రతకాలి. బ్రతక్కపోతే నువ్వు గ్రో ఎలా అవుతావ్. కాని గ్రో అయ్యాక నీ అభివృద్ధికి కారణమయినటువంటి వాళ్ళ గురించి మర్చిపోకు. అంచేత కృతజ్ఞత. ప్రతీ దానికీ కృతజ్ఞత.

ఇవి మీరు గుర్తుంచుకోండి. వీటిని డిస్కస్ చేసుకోండి.

**అంచేత మీకు పెట్టుబడి ఏమిటి?**

శ్రమ, సమయము.

**చేయవలసింది ఏమిటి?**

"వ్యవస్థ" మొట్టమొదట.
తరవాత "బాధ్యత".
తరవాత "మానసిక స్థితి".
**తరవాత "కృతజ్ఞత".**

ఈ హెడ్డింగ్స్‌లో మీరు డిస్కస్ చేసుకొని వ్రాయండి. ఇవాళ చెప్పిందంతా మీరు వ్రాసాక, ఒక పెర్సనల్ నోట్సులాగా తయారుచేయండి. తయారుచేసుకున్న తరవాత నాకు చూపించండి. ఎప్పుడు తయారు చేసుకొంటే అప్పుడు చూపించండి. సరేనా?

స్వస్తి.





## తెలుసుకుందాం ........

### పద్దెనిమిది పురాణాలు

| | | |
|---|---|---|
| 1. భాగవత పురాణము | 2. భవిష్య పురాణము | 3. మత్స్య పురాణము |
| 4. మార్కండేయ పురాణము | 5. బ్రహ్మ పురాణము | 6. బ్రహ్మాండ పురాణము |
| 7. బ్రహ్మ వైవర్త పురాణము | 8. వాయు పురాణము | 9. వరాహ పురాణము |
| 10. వామన పురాణము | 11. విష్ణు పురాణము | 12. అగ్ని పురాణము |
| 13. నారద పురాణము | 14. పద్మ పురాణము | 15. కూర్మ పురాణము |
| 16. స్కాంద పురాణము | 17. లింగ పురాణము | 18. గరుడ పురాణము |

ఏటి వరుసను తెలియజేసే శ్లోకము :

**భ ద్వయం మద్వయం చైవ బ్రత్రయం వ చతుష్టయమ్।**

**అనాపకూస్క లింగాని పురాణాని నిబోధత॥**

**'భ' కారము - 2. 'మ' కారము - 2. 'బ్ర' కారము - 3.**

**'వ' కారము - 4. అ - నా - ప - కూ - స్క - లిం - గ.**

### అష్ట దిక్కుల గాలులు

1. **ఈశాన్యదిక్కు గాలి:** మధుర మనోహరంగా ఉండి సమధాతువు చేస్తుంది. శీతపైత్యము, కఫ, స్తంభ, కంపవాతాలను పోగొడుతుంది. నేత్రరోగాన్ని, రక్తపైత్యాన్ని కలుగజేస్తుంది. జఠరదీప్తిని ఇస్తుంది.
2. **తూర్పు గాలి:** ఉప్పగా, మధురంగా ఉంటుంది. విదాహన్ని పుట్టిస్తుంది. కఫ, పైత్యాలను, ఉబ్బురోగము, వాతరోగాలను ఎక్కువ చేస్తుంది.
3. **ఆగ్నేయదిక్కు గాలి:** గాలి జగటగాను, వేడిగాను ఉండి, నేత్రాలకు హితవుగా ఉంటుంది.
4. **దక్షిణదిక్కు గాలి:** వాత, పిత్త, కఫాలను పోగొట్టి మంచి ఆరోగ్యాన్ని ఇస్తుంది.
5. **నైరుతిదిక్కు గాలి:** మేహమును, తాపాన్ని పుట్టిస్తుంది. సర్వరోగాలను కలిగిస్తుంది.
6. **పశ్చిమదిక్కు గాలి:** వెగటుగా ఉండి ఎక్కువ వేడిచేస్తుంది.
7. **వాయవ్యదిక్కు గాలి:** కారంగా, చేదుగా ఉంటుంది.
8. **ఉత్తరదిక్కు గాలి:** స్వాదుగా, జగటగా, చల్లగా ఉంటుంది. ధాతువులకు బలం కలిగిస్తుందిగాని, శీత పైత్యాన్ని పుట్టిస్తుంది.

(ఫేనులు, ఎయిర్ కూలర్ల నుండి వచ్చే గాలికి కూడా ఈ లక్షణాలు వర్తిస్తాయి.)

## గుప్తవిద్య - ఒక పరిచయం

పేజీలు: 108. వెల: రు. 45.00

వివేకానందకంటే ముందే పశ్చిమదేశాలకు భారతీయ ఆధ్యాత్మికత యొక్క ప్రభను చూపించిన మేడమ్ బ్లావెట్స్కీ అనే ఒక దివ్య చేతనత్వం, రాజవిద్యా రాజగుహ్యం అయిన ఈ ఆధ్యాత్మిక విద్యను 'సీక్రెట్ డాక్ట్రిన్ లేదా గుప్తవిద్య" అనే పేరుతో అందించారు. ఇటువంటి రహస్యమయ 'సీక్రెట్ డాక్ట్రిన్'పై 1995 జనవరి, ఫిబ్రవరి నెలల్లో డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు ఇచ్చిన ఉపన్యాసాలలోని ప్రారంభ ఉపన్యాసాలకు అక్షరరూపమే ఈ

"గుప్తవిద్య - ఒక పరిచయం"

ప్రక్క పేజిలోని చిరునామా నుండి ఈ పుస్తకాన్ని పొందగలరు.

### ముఖ్యాంశాలు:

గుప్తవిద్య - ఈనాటి ఆవశ్యకత
- ఆధ్యాత్మిక జగత్తులో వచ్చిన అద్భుతమైన మార్పు
- చేతనత్వపు పరిణామంలో శ్రీకృష్ణావతారపు భూమిక
- మహాభారతంలో ద్రోణాచార్యుని పాత్ర
- ఋషి పరంపర ప్రయత్నాలు
- ఆధ్యాత్మికత పాఠ్యాంశము - చతుర్దశ భువనాలు

గుప్తవిద్యను అర్థం చేసుకోవడానికి
- ఎదురయ్యే సమస్యలు
- సహాయపడే క్రియావిద్య
- నిద్రాస్థితి ప్రాముఖ్యత
- మానసిక లక్షణాలు
- షరతులు
- నియమాలు
- మనోభూమి - అనుగ్రహం

గుప్తవిద్య అవతరణకు
- మానసిక స్థితులు
- ప్రయోగశాల - మానవ శరీరం
- సంస్కారాలను నాటుకోవడం
- యజ్ఞమయ జీవితం
- సమయం ఆసన్నమయింది
- ప్రయోగాలు చేయాల్సిన దిశ

గుప్తవిద్యను ఉపయోగించుకోవడానికి
- 2, 3, 4 సంఖ్యలపై అవగాహన
- పదాల యొక్క విశాలత్వంపై అవగాహన
- చతుర్విధ పురుషార్థాలపై అవగాహన
- సీక్రెట్ డాక్ట్రిన్ 3, 4 భాగాలు
- ఎదురయ్యే అవాంతరాలు





ఆధ్యాత్మికత అనే పదానికి చాలా చాలా నిర్వచనాలు, చాలా చాలా వివరణలు, explanations ఎవరికి తగ్గట్టు వారు, ఎవరి స్థాయికి తగ్గట్టు వారు, ఎవరి కృషిని బట్టి వారు చెప్పుకుంటూ వస్తారు.

కుండలినీ సాధనే మా లక్ష్యమని కొందరు, మంత్రసాధనే మా లక్ష్యమని కొందరు, మోక్షమూ, ముక్తీ మా లక్ష్యమని కొందరు, ఇలా రకరకాలయిన లక్ష్యాలతో రకరకాలయినటువంటి భావాలతో ఆధ్యాత్మికతలోనికి అడుగు పెడుతున్న ఈ తరుణంలో ఆధ్యాత్మికవిద్య యొక్క అసలైన లక్ష్యానికి తనదైన వైజ్ఞానిక దృక్పథంలో డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు ఇచ్చిన వివరణే,

## ఆధ్యాత్మిక విద్య లక్ష్యము - అనుగ్రహ మాలామంత్రము

పేజీలు: 108. వెల: రు. 35.00

### ముఖ్యాంశాలు:

ఆధ్యాత్మిక విద్య - లక్ష్యము, అపోహలు
- ప్రాచీన భారతావని ప్రభ
- ఆధ్యాత్మికత లక్ష్యము
- ఆధ్యాత్మిక రంగంలో ఉన్న అపోహలు
- విశ్వశ్రేయస్సుకే ఆధ్యాత్మిక విద్య

గురుతత్త్వము - అవగాహన, అపోహలు
- గురువు అనుగ్రహం - శిష్యుడి ప్రయత్నం
- సర్వవ్యాపి అయిన గురువు
- గురువును దర్శించే విధానం
- గురువు యొక్క సర్వసమర్థత

అనుగ్రహ మాలామంత్రము
- ఆధ్యాత్మికత యొక్క లక్ష్యాన్ని అందించే అనుగ్రహ మాలామంత్రము

సాధనా విధానం
- 24 గంటలూ సాధన
- సాధనలోని తీవ్రత
- ఓంకార సాధన
- స్థల ప్రదక్షిణ

పై రెండు పుస్తకాలకు

పి. సీతారాముడు,
విశ్వకర్మ పబ్లికేషన్స్, శ్రీరామ్ చిట్స్ కాంప్లెక్స్,
నటరాజ్ థియేటర్ వద్ద, భీమవరం - 534 002,
ప.గో. జిల్లా.